ప్రజల మాట ప్రగతి బాట

మేడ్చల్ నియోజకవర్గం

## బీఆర్ఎస్‌లో చేరికలు



కౌడె వెంకటేశ్, రాజులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి – మేడ్చల్

మేడ్చల్ రూరల్, నవంబర్ 3: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్శితులై అనేక మంది బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఆ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి అన్నారు. మేడ్చల్ మండలం మండమాదారంలో శుక్రవారం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు 30 మంది మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కేవలం బీఆ



బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మహేందర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన నాయకులు

ర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. ఎన్నికల్లో మంత్రి మల్లారెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించబోతున్నారని జోస్యం చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దయానంద్ యాదవ్, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు విజయానందరెడ్డి, మార్కెట్ చైర్మన్ భాస్కర్‌యాదవ్, డబిల్‌పూర్ పీఏసీఎస్ చైర్మన్ సురేశ్‌రెడ్డి, సర్పంచ్ శ్యామల ప్రభాకర్‌రెడ్డి, నాయకులు రాజమల్లారెడ్డి, సుదర్శన్, సత్యనారాయణ, ప్రభాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, యూనస్, శ్రీకాంత్‌రెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

## అవినీతి నిర్మూలనకు సహకరించాలి



నాగారం మున్సిపల్ కార్యాలయంలో అవినీతి నిర్మూలన వారోత్సవాల్లో మాట్లాడుతున్న హరిబాబు

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 3 : ఉద్యోగులు అవినీతికి పాల్పడకుండా ప్రజలకు ఉత్తమ సేవలందించాలని వైర్‌లెస్ మానిటరింగ్ స్టేషన్ ఇన్‌చార్జి హరిబాబు అన్నారు. భారత ప్రభుత్వం చేపట్టిన అవినీతి నిర్మూలన వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం నాగారం మున్సిపల్ కార్యాలయంలో ఉద్యోగులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి విధి నిర్వహణలో అవినీతికి పాల్పడకుండా సేవలందించాలన్నారు. అవినీతి రహిత భారతదేశాన్ని తయారు చేసేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేదర్‌కుమార్, మేనేజర్ చంద్రశేఖర, డీఈ రఘు, అధికారులు జ్ఞానేశ్వర్, రాజు, మురళి మనోహర్, రవీందర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కారు గుర్తుకు ఓటేద్దాం..



కారు గుర్తుకు ఓటేసి సంక్షేమ సర్కారుకు అండగా నిలబడాలని బోడుప్పల్ 18వ డివిజన్‌లో శక్రవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంత్రి చామకూర మల్లారెడ్డికి ఓటేయాలని కాలనీవాసులను స్థానిక కార్పొరేటర్ పులకండ్ల హేమలతజంగారెడ్డి, పార్టీ కార్యకర్తలు ఓటు అభ్యర్థించారు. పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. – బోడుప్పల్, నవంబర్ 3

# అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్‌తోనే..

- మంత్రి మల్లారెడ్డి గెలుపు ఖాయం
- పీర్జాదిగూడ మహిళా సమ్మేళనంలో మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, చామకూర ప్రీతిరెడ్డి

పీర్జాదిగూడ/ఘట్‌కేసర్ రూరల్/మేడ్చల్, నవంబర్ 3: రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి సీఎం అవుతారని, మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడిన మంత్రి మల్లారెడ్డి గెలుపు ఖాయమని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, చామకూర ప్రీతిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పీర్జాదిగూడలో నిర్వహించిన మహిళా సమ్మేళనానికి వారు హాజరయ్యారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో మంత్రి మల్లారెడ్డికి విశేష ఆదరణ లభిస్తున్న దని ప్రతి ఒక్కరూ మద్దతు తెలుపుతున్నారని అన్నారు. ప్రీతిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో కొందరు కాంగ్రెస్ నాయకులు ప్రలోభాలకు గురిచేస్తున్నారని, వారు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు బీఆర్ఎస్‌తోనే ఉంటారని తెలిపారు.పార్టీ స్థానిక మహిళా అధ్యక్షురాలు నిర్మల ఆధ్వర్యంలో జరిగిన సమ్మేళనంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మహిళా సమ్మేళనంలో మాట్లాడుతున్న చామకూర ప్రీతిరెడ్డి



మేడ్చల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహారెడ్డి

### బీఆర్ఎస్‌కే సంపూర్ణ మద్దతు ప్రకటించాలి

అన్ని విధాలా ఆదుకుంటున్న బీఆర్ఎస్‌కే ప్రజలు మద్దతు ప్రకటించాలని ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి అన్నారు. మండలంలోని అవుషాపూర్‌లో కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు డీ. భిక్షపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు. కొర్రెములలో సర్పంచ్ వెంకటేశ్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. పంచాయతీ సభ్యుడు దుర్గరాజు గౌడ్ పాల్గొన్నారు.



అవుషాపూర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు కొండల్‌రెడ్డి, తదితరులు

### మేడ్చల్ మున్సిపాలిటీలో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

మంత్రి మల్లారెడ్డిని గెలిపించాలని మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహారెడ్డితో పాటు పలువురు కౌన్సిలర్లు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తున్న బీఆర్ఎస్‌కే ఓటేయాలని కోరారు. అభివృద్ధి కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటేయాలని, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల డిపాజిట్లు గల్లంతు చేయాలని పిలుపునిచ్చారు.

# భక్తిశ్రద్ధలతో చండీహోమం, ధాన్యాధివాసం

- కీసరలో కొనసాగుతున్న బొడ్రాయి పునఃప్రతిష్ఠాపనోత్సవాలు
- పాల్గొన్న మంత్రి చామకూర మల్లారెడ్డి



చండీహోమంలో పాల్గొన్న సర్పంచ్ నాయకపు మాధురీవెంకటేశ్, ప్రజాప్రతినిధులు, భక్తులు



బొడ్రాయి ధాన్యాధివాసంలో పాల్గొన్న కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

కీసర, నవంబర్ 3; కీసర మండలకేంద్రంలో నాభిశిల బొడ్రాయి పునఃప్రతిష్ఠా మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. వేదపండితులు వెంపటి ప్రభాకర్‌శర్మ, సాయికిరణ్‌శర్మ, సందీప్‌శర్మ ఆధ్వర్యంలో వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. శుక్రవారం కీసరలోని యాగశాలలో గురువందనం ప్రారంభ ఆవాహిత దేవత, నిత్యపూజ, చండీహోమం, రుద్రహోమం, మూలమంత్ర హోమం, మహన్నపన్నం, ధాన్యాధివాసం, తీర్థ ప్రసాద వితరణ, ప్రదోషకాలు ఫలపుష్ప శయ్యాధివాసం రాజోపచారులు, దీపారాధన సేవ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. యాగశాలలో నిర్వహించిన చండీహోమంలో స్థానిక సర్పంచ్ నాయకపు మాధురీవెంకటేశ్ దంపతుల తోపాటు మరికొంతమంది దంపతులు పాల్గొని పూజలు చేశారు. బోడ్రాయిని యాగశాల ముందుంచి ధాన్యాధివాసం గావించారు. గ్రామ ప్రజలంతా బియ్యాన్ని తీసుకొచ్చి బోడ్రాయిపై పోశారు. సాయంత్రం వరకు నిర్వహించిన వివిధ పూజా కార్యక్రమాల్లో కీసరకు చెందిన ప్రజాప్రతినిధులు, ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### పాల్గొన్న మంత్రి చామకూర మల్లారెడ్డి

కీసర బొడ్రాయి పునఃప్రతిష్ఠాపనోత్సవాల్లో శుక్రవారం మంత్రి చామకూర మల్లారెడ్డి పాల్గొన్నారు. రెండో రోజు కార్యక్రమంలో భాగంగా ధాన్యాధివాసం, చండీహోమంలో మంత్రి చామకూర మల్లారెడ్డి పాల్గొన్నారు. సర్పంచ్ నాయకపు మాధురీవెంకటేశ్, ఉప సర్పంచ్ తటాకం లక్ష్మణ్‌శర్మ,ఎంపీటీసీ తటాకం నారాయణశర్మలతో పాటు పలువురు మంత్రి మల్లారెడ్డికి ఘన స్వాగతం పలికారు. మంత్రి వెంట బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

## నైపుణ్యాభివృద్ధితో ఉపాధి అవకాశాలు మెరుగు

మేడ్చల్, నవంబర్ 3 : నైపుణ్యాభివృద్ధితో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా(ఈఎస్‌సీఐ) డైరెక్టర రామేశ్వర్‌రావు అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం 'సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామర్' పేరుతో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇంజినీరింగ్‌లో ఉండగానే పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలను సముపార్జించాలన్నారు. పరిశ్రమలు స్థాపించే స్థాయికి ఎదగాలని, ఉపాధి అవకాశాలను సృష్టించాలన్నారు. ఈఎస్‌సీఐతో ఒప్పందం విద్యా సంస్థలు, పరిశ్రమల మధ్య వారధిగా మారుతుందన్నారు. పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలపై శిక్షణ ఇస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్, ఎఫ్‌డీపీ సెల్ హెడ్ సాయికిశోర్, ఐఐసీ హెడ్ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్, విద్యార్థులు

## ఇన్ఫోసిస్ సందర్శన




వెంకటాపూర్‌లోని అనురాగ్ యూనివర్శిటీకి చెందిన ఏఐ, ఏఐఎంఎల్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా శుక్రవారం పోచారంలోని ఇన్ఫోసిస్ కంపెనీని సందర్శించారు. పలు విషయాలను స్థానిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఐటీ పరిశ్రమలో ఉద్యోగాలు సాధించాలంటే ఎలా సన్నద్ధం కావాలనే అంశంపై ట్రైనింగ్ హెడ్ విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు.
– ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 3